

# అడ్రసు లేని మనుషులు

పంతుల జోగారావు

"ఇవాళ మీ శంకరం గారి నుంచి మళ్ళీ ఉత్తరం వచ్చిందండీ" అని చెప్పింది సీత ఇంట్లోకి అడుగు పెడుతున్న భర్తతో.

ఆమె మాటలు విని, అనంతరావు గతుక్కుమన్నాడు. అతని ముఖం ఓ క్షణం వివర్ణమయి పోయింది. భారంగా నిట్టూర్చాడు. శంకరం నుంచి యిది ఆరో ఉత్తరం! ఏం వ్రాసాడో? జవాబు వ్రాయనందుకు తనమీద కోపం వెళ్ళగక్కుతూ వ్రాసి వుంటాడు. తనమీద వాడికెంత కసిగా వుందో!

కాని...కాని, ఏం చెయ్యగలడు తను! శంకరానికి జవాబు ఎలా వ్రాయగలడు? తనిప్పుడు ఎంత విచిత్రమయిన పరిస్థితిలో యిరుక్కుని వున్నాడో శంకరానికేం తెలుస్తుంది? తన పరిస్థితిని వాడెలా ఊహించగలడు? పాపం, వాడికి మాత్రం అసలు విషయం ఎలా తెలుస్తుంది? అసలు తెలిసే మార్గం అంటూ వుంటే కదా!

'భగవాన్! ఎలాంటి దుస్థితి కలిగించావయ్యా' నిట్టూరుస్తూ కుర్చీలో కూలబడ్డాడు అనంతరావు.

సీత కాఫీ అందించి, దానితో పాటే శంకరం నుంచి వచ్చిన ఉత్తరం అతని చేతిలో పెట్టింది.

ఉత్తరం అందుకుని, అనాసక్తంగా ప్రక్కనే టేబిలుమీద పడేసాడు అనంతరావు. అతని మనసంతా చికాగ్గా తయారయింది. ఏదో వెలితి అతని గుండె నిండా ఆవరించింది. ఉత్తరం చదవాలనిపించటం లేదు. అందులో ఏం వ్రాసి వుంటాడో తెలుసు. మామూలే. లోగడ వచ్చిన నాలుగయిదు ఉత్తరాలూ ఎలా వున్నాయో, యిదీ అలాగే వుంటుంది. కాకపోతే యిందులో మరింత ఘాటుగా తిడుతూ రాసి వుండొచ్చు.

కాఫీ త్రాగటం పూర్తిచేసి, గ్లాసు సీతకి అందించాడు. భర్త మనసు చికాగ్గా తయారయిందని సీతకి తెలుసు. ఆ సమయంలో ఏం మాట్లాడినా అతన్ని మరింత విసిగించినట్టే అవుతుంది. అందుకే మరేం మాట్లాడకుండా వంటింట్లోకి వెళ్ళిపోయింది.

అనంతరావు ఓ నిముషం కళ్ళు మూసుకుని, కణతలు చేత్తో రుద్దుకుంటూ కుర్చీలో వెనక్కి జేరబడి పోయేడు. అతని మనస్సూ, శరీరమూ రెండూ పూర్తిగా అలసిపోయి విశ్రాంతి కోరుతున్నాయి. ఓ క్షణం అలా సొలసిపోయినట్టుగా వున్నాక మళ్ళీ నెమ్మదిగా కళ్ళు తెరిచాడు. ప్రక్కనే టేబిలుమీద ఉత్తరం కనిపించింది.

ఆ వుత్తరం తన బాల్య మిత్రుడు శంకరం వ్రాసింది. ఆ దస్తూరీతో తనకు చాలా సంవత్సరాల పరిచయం వుంది. అడ్రసు చూసేడు. 'ఎ. అనంతరావు, సెకండరీ గ్రేడు టీచరు, కంచర వీధి, పార్వతీపురం' అని వుంది. అక్షరాలు పడుకోబెట్టినట్టుగా రాస్తాడు. ఆ పరిచితమైన దస్తూరీ చూస్తూ వుంటే శంకరాన్ని చూసినట్టుగానే అనిపిస్తోంది.

నిజానికి శంకరాన్ని చూసి ఎంతకాలమయింది! ఆరేళ్ళు కావటం లేదూ? ఎప్పుడో ఆరేళ్ళ క్రిందట అరుణ పెళ్ళికని ఒంగావూరొచ్చాడు. సాయంత్రం చీకటి పడుతూండగా రైలు దిగేడు. మళ్ళీ చీకటితోనే వెళ్ళిపోయేడు. శెలవు లేదుట. వాడి వుద్యోగం అలాంటిది మరి! ఏం ఉద్యోగం చేస్తున్నాడో? అడిగితే నవ్వి ఊరుకున్నాడు, 'ఏదో—పొట్టగడవటానికి ఓ కంపెనీలో చిన్న గుమాస్తాను' అన్నాడు. కంపెనీ పేరు తనడగనూ లేదు, వాడు చెప్పనూ లేదు.

శంకరం, తనూ యిద్దరూ కలిసి యిక్కడే హైస్కూల్లో చదువుకున్నారు. కలిసే తిరిగారు. ఒక్క క్షణం విడవకుండా తిరిగేవాళ్ళు. చీమచింత బొట్లు ఏరుకోడం కోసం చెట్లెక్కితే ముళ్ళు గీరుకుపోయి రక్తాలు కారడం, ఖాళీ సిగరెట్ పెట్టెలు కూడబెట్టడం కోసం ఎండని లక్ష్యపెట్టకుండా నవరత్నా టాకీస్ వెనకాల చెత్తకుప్పల్ని కెలుకుతూ తిరగడం, బయ్యన్న కోనేరులో ఈత కొట్టడం, ఏడు కానాల దగ్గర ఇసకమీద సాయంత్రం పూట పడుక్కుని సినిమా కబుర్లు చెప్పుకోవడం... ఒక్కొక్క దృశ్యం... ఓహ్... ఎంత మధు

రంగా యిప్పటికీ తన కళ్ళకి కట్టినట్టుగా గుర్తుకొస్తున్నాయి.

వసారాలో, నాన్న కోప్పడుతాడేమోనని.. టిక్కుటిక్కుమంటూ తెలుగు వాచకం పట్టుకుని కూచునేవాడు తను. శంకరం వీధిలోంచి సన్నగా ఈల వేసేవాడు. అది తాము ఏర్పరచుకొన్న సంకేతం. అంటే ఆటకి రమ్మని అర్థం. దబ్బునలేచి తను వీధిలోకి పరుగుతీసేవాడు. ఓసారి ఆ ఈల కాస్త నాన్న చెవిన పడనే పడింది. 'ఓరి రౌడి వెధవల్లారా!' అంటూ నాన్న యిద్దరి వీపులూ వాగగొట్టేడు.


జుట్టుకు
సిల్కువంటి మృదుత్వము
నిచ్చుటకు నైసర్గిక
ఉపాయము...



శుద్ధమైన షికాయిలోని సహజ లాభకర గుణములు స్వస్తిక్ షికాకాయ్ సబ్బులో నింపబడినవి. వాడడానికి అనువైనది. లిక్విడ్ షాంపూ కంటే ఎంతో సౌమ్యమైనది.




దీని పుష్కలమైన, మృదువైన నురగ మీ జుట్టును మెత్తగా, పూర్తిగా శుభ్రపరుస్తుంది. మీ జుట్టును ఆరోగ్యంగా, నిగనిగలాడేలా వుంచుతుంది. తాజా సువాసన నింపి పట్టువంటి మృదుత్వాన్ని ఒసగుతుంది.




స్వస్తిక్
షికాకాయ్ సబ్బు

ఇందులో షీకాయి కలిసి వుంది. భారత స్త్రీల అందమైన జుట్టుకు పారంపర్యమైన రహస్యము.

shilpi dm 25/79 tel

ఎలాంటి
అజీర్ణమైనా
మంత్రించినట్లు
నయమవుతుంది

హ్యూలెట్స్ మిక్చర్

ఉచితం! ఉచితం!
స్టాకున్నంతవరకే, త్వరపడండి
అం బ డి పూ డి
సెక్సు విజ్ఞాన ప్రచురణలు
1 గర్భమూ-గర్భ నిరోధం (40 చిత్రాలతో) 2. గుప్తజ్ఞానం (6000 మంది దంపతుల సమస్యలకు పరిష్కారం) 3 స్త్రీ కోరేదేమిటి? 4. అరచేతిలో వైకుంఠం (అందరిని నమ్మించడం. మెప్పించడం ఎలా?) 5. కోర్కెలు తీరడానికి 100 మంత్రాలు 6. భయమెందుకు (హస్త ప్రయోగ బాధితులు) 7. స్వామి అయ్యప్ప 8. దయ్యాలుచేసే గమ్మత్తులు. రు.25/- మనియార్డరు పంపినవారికి పంపబడును V P. పద్ధతిలేదు, ముందుగా డబ్బు పంపాలి.
జలజ ప్రచురణలు—విజయవాడ-3.

శు భ వా ర్త

నాడీ ప్రవీణ, దీర్ఘరోగ నిపుణులు
డా. ఎస్. ఎస్. రావు, M.B.H, R.M.P.
గారిని సంప్రదించండి.
రావూస్ ప్రోడక్ట్సు & క్లినిక్,
ఫ్లాట్ నెం. 471. జూబిలీహిల్సు కో-ఆపరేటివ్‌సొసైటీ బిల్డింగ్సు,
బంజారాహిల్సు ఎక్స్‌టెన్‌షన్, హైదరాబాద్-500034.
[నాంపల్లినుండి బస్సు రూట్ 185]

శరీర బలహీనత, పూర్తిగా పెరుగుటగాని, చిన్నప్పటినుండి ఏమందువలన లావుకాకపోవుట అంగములు వుండవలసిన సైజులో వుండకపోవుట, నరముల బలహీనత, మానసికవ్యాధులు, ఫిట్సు, భయం, గుండె దడ, రక్త ప్రసరణ ఎక్కువ గావడం లేక తక్కువ గావడం, సర్వ విధములగు దగ్గులు, ఉబ్బసం, పొత్తికడుపు ఎత్తుగా పెరగడం, జలోదరం, కడుపు నొప్పి, గ్యాస్ట్రిక్ ట్రబుల్స్ లివర్ జబ్బులు, కడుపులో గాలిచేరుట, స్త్రీల ముట్టుకట్టు నొప్పి, కసువువ్యాధి (ఏ రంగైనాసరే) మూత్ర వ్యాధుల మూలశంకు, శుఖవ్యాధులు, స్త్రీలకుగాని, పురుషులకుగాని ఒకరిపై ఒకరికి విముఖత, పిల్లలు లేకపోవుట, వీపు నొప్పి, నడుమునొప్పి, కీళ్లవ్యాధులు, వాపు, నీరు చేరుట, చర్మ వ్యాధులు, పుండ్లు, ఎక్కడైనా చర్మము దళసరిఎక్కుట, బోదవాపు, జ్వరం, పక్షవాతం మొదలైన వ్యాధులు దీర్ఘ వ్యాధులుగా పరిణమించినపుడు మాత్రమే వీరు చికిత్స చేయుదురు. తరుణ వ్యాధులు వీరు తీసుకోరు.

సంప్రదించు కాలం : ఉ. 7 గం. నుండి సా. 5 గం. వరకు
పరీక్షఫీజు రు. 15/-. చికిత్సకు అదనం.

ప్రతి నెల క్యాంపులు :- 5వ తేది కర్నూలు — న్యూ ఉడిపి హోటల్, పెద్ద మార్కెట్ వద్ద. 6వ తేది గుంటకల్ — శ్రీలాడ్జి. 7వ తేది కడప — ద్వారకా లాడ్జి. 8వ తేది తిరుపతి- భీమాస్ ఆనెక్స్ లాడ్జి. 9, 10 తేదీలు మద్రాస్—కోమల విలాస్, నెం.5 ఫ్రాన్సిజోసఫ్ స్ట్రీట్ (జి.టి.). 11వతేది నెల్లూరు— హోటల్ సింహపురి, 12వ తేది గుంటూరు—ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్‌రోడ్. 13, 14 తేదీలు రాజమండ్రి — శాంతినివాస్, మెయిన్ రోడ్), 15, 16 తేదీలలో వైజాగ్ బృందావన్ లాడ్జి. డాబా గార్డెన్సు 17వ తేది విజయవాడ—మోడ్రన్‌కేఫ్ లాడ్జి (గాంధీనగర్). 18వ తేది ఖమ్మం —మయూర్‌కేఫ్ (శీషుమహల్ లాడ్జి). 19వ తేది వరంగల్ — హోటల్ మధురాజ. 20వ తేది నుండి హెడ్డాఫీసు.
SWASTIK

# అడ్రసులేని మనుషులు

అన్నీ, నిన్నటికి- నిన్న జరిగినట్టుంది. కాని ఎన్నేళ్ళయిందో!

హైస్కూలు చదువు పూర్తవగానే శంకరం ఉద్యోగం వెతుక్కుంటూ విశాఖపట్నం వెళ్ళిపోయేడు. తనుండి పోయేడు ఈ వూళ్ళోనే. ట్రైనింగు పూర్తిచేసి, యిక్కడే టీచరు వుద్యోగం సంపాయించుకుని, సంసారాన్ని లాక్కొస్తున్నాడు. అప్పట్లో శంకరం చిన్నాన్నెవరో విశాఖలో వుండేవారు. వుద్యోగం వేయిస్తాననమ్మాంటే తల్లితోబాటు వెళ్ళిపోయేడు.

వాడ్ని రైలెక్కించడానికి వెళ్ళాడు తను. అలవాటయిన ప్లాట్ ఫారమే. కానీ అప్పుడు మాత్రం కొత్తగా, వింతగా, ఏదో వెలితిగా వున్నట్టనిపించింది. రైలు కదిలి పోతూ వుంటే కళ్ళంట నీళ్ళు తిరిగాయి. ఉత్తరాలు జీవితాంతం రాసుకుంటూ ఒకర్నొకరు ఎప్పటికి మరచి పోగూడదని ప్రమాణాలు చేసుకున్నారు.

తననుంచి శంకరాన్ని వేరుచేస్తూ రైలు హడావిడిగా వెళ్ళిపోయింది. అంత హడావిడిగానూ, వేగంగానూ కాలం తిరిగిపోయింది. పెళ్ళిళ్ళయాయి. పిల్లలూ బాధ్యతలూ పెరిగి, జీవితంలో ఒక స్తబ్దత, యాంత్రికత యేర్పడ్డాయి.

అయినా, తను మధ్య ఉత్తరాలు మాత్రం నడుస్తూనే వున్నాయి. కనీసం నెలకో వుత్తరమయినా వ్రాసుకుంటూ వుంటారు. శంకరం ఏదో కంపెనీలో స్థిరపడ్డాడు. ఈలోగా కొన్ని యిళ్ళు మార్చేడు. యిల్లు మారినప్పుడల్లా కొత్త అద్దెయింటి అడ్రసుయిస్తూ ఉత్తరం రాసేవాడు.

తన అడ్రసు మాత్రం మారలేదు. ఈ ఊళ్ళోనే- తాతలు కట్టించిన శిథిలమయిపోతున్నట్టున్న పాత పెంకుటింట్లోనే - మునుపెలా వుండేవాడో, యిప్పుడూ అలాగేవున్నాడు. కాకపోతే కొంచెం వయసూ, బరువు బాధ్యతలూ పెరిగాయంతే.

ఈ ఊరు కూడా ఏం మారలేదు. పైకి పొడుచుకొచ్చి కాళ్ళకి గుచ్చుకునే మెట్టంగి రాళ్ళతో రోడ్లూ, నడివీధుల్లోనే అడ్డంగా కట్టేసిన పశువులూ, వాటి పేడ కుప్పలూ,

అరిగిపోయిన సినిమా రికార్డులనే వేస్తూ, మధ్య మధ్య బొంగురు గొంతుకతో, తప్పుల తడకలతో "నేనే చూడండి...మీ అభిమాన థియేటర్లో— అందరి అందగాడు... మీ రంగు రంగుల సొప్పుసుందరి..." అంటూ చొప్పదంటు ప్రకటనలు చేసే సినిమావాళ్ళ రిక్షాలూ... ఈ జీవితం నిజానికి చాలా యిరుకైనది. కాని, చాలా కాలంగా అలవాటయిన వాతావరణం కనుక యిది కూడా యిబ్బందిగా లేదు.

ఇక్కడ— పల్లె పట్నం కాని యీ మధ్యస్థపు గబ్బిలంలాంటి యీ వూళ్ళో తనతో తిరిగిన శంకరం — ఇప్పుడు వైజాగ్‌లో వుంటున్నాడు. ఆ జీవితమే వేరు! ఆ సముద్రం, ఆ సిటీబస్సులూ, కార్లూ, స్కూటర్లూ, హడావిడీ, జన చైతన్యమూ—రాత్రిపూట కళ్ళు మిరిమిట్లు గొలిపే ఆ విద్యుద్దీపాల తోరణాలూ— ఆ లైఫ్ వేరు. అందులో థ్రిల్ వేరు.

పాత పందిరి మంచం మీద పడకలాంటి తన జీవితానికీ, పడకకీ సోమరితనానికీ తావులేని జీవన స్రవంతి ఉరవడితో శంకరం బ్రతుక్కీ ఎంత అంతరం వుంది! అదే విషయం వాడికి ఉత్తరాల్లో రాస్తే, వాడు పెట్టించుకున్నట్టే కనిపించడు.

అరుణ పెళ్ళికని వచ్చినప్పుడు ఆ ఒక్క రాత్రీ విన్నికబుర్లు చెప్పాడో! సుడిగాలిలాగానే వెళ్ళిపోయేడు. ఎంత బతిమలాడినా వున్నాడు కాడు; శలవు లేదుట. అసలు ఆ నెలలో శలవు దొరకడమే అపురూపంట!

ఆ రాత్రి ఉన్నచోట కూచోనివ్వలేదు; ఒక్కచోట నిలబడనివ్వలేదు. ముహూర్తం పూర్తయి భోజనాలు చేసాక తనని వీధిలోకి బయల్దేరదీసాడు. తాము కలిసి, తిండీ తిప్పలూ మరిచిపోయి మరీ తిరిగిన ప్రదేశాలన్నీ చూసి తీరాలని పట్టుబట్టాడు. రాత్రంతా తిరిగి తిరిగి, నిద్ర ముంచుకురాకుండా టీలు త్రాగుతూ, సిగరెట్లు కాలుస్తూ—ఆ రాత్రంతా వర్తమాన జీవితాన్నీ, చికాకుల్నీ మరిచిపోయి, అన్నీ చిన్ననాటి ముచ్చట్లే ముచ్చటించుకున్నారు. ఏడు కానాల దగ్గర యిసకలో, ఆ వెన్నెల్లో వెల్లికిలా పడుక్కొని కబుర్లు చెప్పుకోవడం అది వింత అనుభవం!

అంతే!

ఆ తరువాత శంకరాన్ని మళ్ళీ చూడడం తటస్థించనే లేదు అరుణ పెళ్ళికి వచ్చి వెళ్ళిన తరువాత యిల్లు మారినట్లున్నాడు. అడ్రసు మారింది నెలకో, రెణ్ణెళ్ళకో శంకరం నుంచి క్షేమాలు తెలుపుతూ ఉత్తరం వచ్చేది. దానికి తనూ వెంటనే జవాబు వ్రాసేవాడు.

కాని...

ఈ మధ్య మూడింటి వాడి నుంచి వరుసగా ఉత్తరాలొస్తున్నాయి తను సమాధానం వ్రాయటం లేదు. ఎలా వ్రాస్తాడు. తన యిబ్బంది వాడికేం తెలుస్తుంది? అసలీ పరిస్థితే విచిత్రమయింది. ఎప్పుడూ వూహించనిదీనూ! తలచుకుంటూ వుంటే నవ్వు వస్తోంది. ఒక్కోసారి చెప్పలేనంత చిరాకూ, విసుగూ కూడా కలుగుతున్నాయి.

విప్పి ఉత్తరం చింపి చదివాడు.

"అనంతం,

ఇప్పటికి అయిదు ఉత్తరాలు నీ నుంచి నాకు బాకీ. జవాబు ఎందుకు రాయడం లేదు? బద్ధకం కారణం అనుకోను అదే కారణమయితే మాత్రం నీమీద చాలా కోపం వస్తోంది. వెంటనే మనూరొచ్చి నిన్ను చెడామడా తిట్టిపోదామనిపిస్తోంది. కనిపిస్తే నిలువునా కడిగేద్దామని వుంది. ఒకవేళ... ఏమయినా యిబ్బందుల్లో, చికాకుల్లో వున్నావేమో! అని కూడా అనిపిస్తోంది. నీ గురించి తెలుసుకోవాలని ఆరాటంతో ఓ ప్రాణి ఇక్కడ వుందని మరిచిపోతున్నావురా అనంతం!


దీనిక్కూడా నీ నుంచి జవాబు రాకపోతే— మన స్నేహలతని నిర్దాక్షిణ్యంగా నువ్వే క్రూరంగా త్రుంచివేసినట్టు భావిస్తాను. బిగపట్టిన వూపిరితో నీ మంచి ఉత్తరం కోసం ఎదురు చూస్తూ—

— నీ, శంకరం."

ఉత్తరంలో ప్రతి అక్షరంలోనూ, పదంలోనూ పొంగి పొరలిన స్నేహ తుషారంతో శరీరం తడిసిపోయినట్టనిపించింది. మనసు పిడచకట్టుకు పోయినట్టనిపించింది. ఏం చెయ్యాలో తెలీని అశక్తతతో నిస్త్రాణగా అయిపోయాడు అనంతరావు.

ఈ ఉత్తరానికి జవాబు ఎలా రాయాలి? ఏ అడ్రసుకి వ్రాయాలి! వాడిప్పుడు ఏ అడ్రసులో వున్నాడో ఎలా తెలుస్తుంది?

అనంతరావు విశాఖపట్నం వెళ్ళివచ్చి దాదాపు మూడు నెలలు దాటుతోంది. ఈ మూడు నెలల్లోనూ యిది ఆరో ఉత్తరం! ఇంతవరకూ వచ్చిన ఉత్తరాలలో వాడి అడ్రసు వాడెక్కడా వ్రాయలేదు - లోగడ యిల్లు మారినప్పుడల్లా శంకరం విధిగా మారిన యింటి అడ్రస్ వ్రాసేవాడు. ఇప్పుడెందుచేతో అలా చెయ్యలేదు. అలాంటప్పుడు శంకరానికి ఏ అడ్రసుకని ఉత్తరం వ్రాయడం! పాత అడ్రసుకే రాద్దామంటే శంకరం అక్కడ నుంచి యిల్లు మారిపోయినట్టు స్పష్టంగా తను విశాఖ వెళ్ళడంతో తెలిసింది. వాడినుంచి ఉత్తరాలు



హస్తప్రయోగము • నపుంసకత్వము
# సెక్సు హాస్పటల్



దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే సంప్రతించండి!

డా॥ A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U.(CEYLON) R.A.M.P
గవర్నరుపేట, మ్యూజియం రోడ్, విజయవాడ 2 (A.P)
ముఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స

VTS/P/84

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత డి. గోపాలాచార్యులవారి
# జీవామృతం

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేటు) లిమిటెడ్
మదరాసు-17

కా.పి. వి. కె. రావ్, B.A సెక్స్ స్పెషలిస్ట్



వైద్య విద్వాన్ — వైద్యాచార్య
హస్తప్రయోగం, నరముల బల హీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము మొదలగు రోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్,
టి.బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700 & 1010

అత్యున్నతమైన మృదువైన కాటన్
# ట్యాంగో®
అండర్‌వేర్లు
# ట్యాంగో®
బనియన్లు

మారుతున్నట్టు గాని, మారినట్టు గాని, ఉత్తరం లేక.

అనంతరావు సాధారణంగా ఊరు వదిలి ఎక్కడికీ వెళ్ళడు. శంకరం దగ్గరికి వెళ్ళా లనుకుంటూనే యిన్నేళ్ళుగా ఆ ఆలోచనని ఆచరణలో పెట్టలేకపోయాడు.

అనుకోకుండా విశాఖ వెళ్ళే పని తగిలింది. తను వస్తున్నట్టుగా శంకరానికి ముందుగా తెలియజేసే వ్యవధి కూడా లేకపోయింది. హఠాత్తుగా బయల్దేరాల్సి వచ్చింది. ఉల్లిపాయల వారి వీధిలో, పద్మనాభరావు కేరాఫ్ అడ్రసుగల యింట్లో వుంటున్నాడు శంకరం. ఆ అడ్రసు పట్టుకుని విశాఖపట్నం బయల్దేరాడు అనంతరావు.

ఆ యిల్లు కనుక్కోవడం ఏమంత కష్టం కాలేదు. ఆ యింట్లో నాలుగైదు వాటాల వాళ్ళుంటున్నారు.

ఓ యిరవైయేళ్ళ అమ్మాయి ముందర వసారాలో కూచుని ఏదో చదువుకుంటోంది. ఆ అమ్మాయిని శంకరం గురించి అడిగాడు తను. ఆ అమ్మాయి పరధ్యానంగా తన వేపు చూసింది.

"ఆ పేరుగల వాళ్ళెవరూ యిక్కడ లేరండీ" అంది.

"పద్మనాభరావు గారుండేది యీ యిల్లేనా ?"

"అవునండీ, ఆ వాటాలో వుంటున్నాం. ఆయన మా నాన్నగారే."

"ఇదే యింట్లో వుంటున్నట్టుగా అడ్రస్‌లో వుందమ్మా" మరోసారి అడ్రసు చూసుకుంటూ చెప్పాడు అనంతరావు.

ఆ అమ్మాయి పెదవి విరచి "లేదండీ— శంకరం గారిక్కడ లేరు— ఒకవేళ యింతకు ముందు వుండేవారేమో! బహుశా యిల్లు మారిపోయి వుండొచ్చు" అనేసింది.

అనంతరావు కంతా అయోమయంగా అనిపించింది. నిరాశగా వీధిలోకి వచ్చేసాడు. ఎందుకయినా మంచిదని వీధిలో మరో యిద్దరు ముగ్గుర్ని కూడా వాకబు చేసాడు. ఎవరూ శంకరం గురించి చెప్పలేకపోయారు.

శంకరం ఆఫీసు అడ్రసు అసలే తెలీదు. వాడితో సరదాగా ఓ రోజు గడపాలనుకున్న తను ఎంతో ఆశతో, ఆత్రుతతో బయల్దేరాడు. కాని తనకు పుట్టెడు నిరాశ, నిస్పృహ మిగిలింది. బాధతో బరువెక్కిన గుండెతో తిరిగి వచ్చేసాడు.

# అడ్రసు లేని మనుషులు

వచ్చేసాక, శంకరం నుంచి ఆ అడ్రసు మీదుగా ఉత్తరం వస్తుందేమోనని వెయ్యి కళ్ళతో ఎదురు చూసాడు. ఈ మూడు నెలల్లో మూడు ఉత్తరాలు వచ్చాయి కానీ— ఎక్కడా యిల్లు మారిన విషయం లేదు. ఆ యింట్లో లేడని ప్రత్యక్షంగా తెలిసి కూడా తిరిగి అదే పాత అడ్రసుకి వ్రాయడం బుద్ధి తెలివి తక్కువ తప్ప మరేం కాదు.

శంకరం ఏం చేసాడేం! వాడి బుర్ర యింత మొద్దుబారి పోయిందేంటీ ?

ఈ సమస్యకి పరిష్కారం ఏమిటి ?

ఈ అర్థంలేని ఫార్స్‌కి పరిసమాప్తం ఏమిటి ?

అంతు పట్టడం లేదు అనంతరావుకి. ఉత్తరం, ఉత్తరాల కట్టకి గుచ్చి, వంటింట్లోకి వెళ్ళాడు.

సీత పిల్లలకి అన్నాలు పెడుతోంది.

"చూసావా వాడు మళ్ళీ విషాదంగా వ్రాశాడు" అన్నాడు భార్యతో. అతని గొంతులో వేదన తొణికిసలాడుతోంది. సీతకి కూడా ఈ పరిస్థితి వింతగానే వుంది.

"అడ్రసు యిచ్చాను. ఉత్తరం వ్రాయ లేదని ఏడిపోసుకుంటాడు. ఏం చెయ్యడం?" చిన్నపిల్ల ఒంటిమీద పోసుకున్న అన్నం మెతుకులు చూపుడు వేలితో తొలగిస్తూ మళ్ళీ అన్నాడు అనంతరావు.

సీత ఓ క్షణం ఆలోచించి అంది: "పోనీ మళ్ళీ ఆ పాత అడ్రసుకే— అంటే ఉల్లిపాయలవారి వీధికే ఓ ఉత్తరం వ్రాసి చూడకూడదూ ?"

అనంతరావు కనుబొమలు ముడిపడ్డాయి. "వాడక్కడ లేడని తెలిసీ అలా చేస్తే ఏం ప్రయోజనం!"

"ఊహూ .. కాదండీ... మీరు కనుక్కున్నది ఎవరో ఓ అమ్మాయిని కదా! ఆ పిల్లకి సరిగా తెలిసి వుండక పోవచ్చు— ఇంట్లో పెద్దాయన లేడని చెప్తున్నారుగా. శంకరంగారు యిల్లు ఎక్కడికి మార్చిందీ ఆయనకి తెలిసి వుండొచ్చు. అలాగయితే ఆ అడ్రసుకే ఉత్తరం వ్రాస్తే ఆయనా ఉత్తరం శంకరం గారికి పంపించే యేర్పాటు చెయ్యవచ్చును కదా! ప్రయత్నించి చూస్తే తప్పేముంది ?"

సీత ఆలోచన సబబుగా వున్నట్టు తోచింది అనంతరావుకి. వెంటనే ఓ ఉత్తరం వ్రాసి పడేసాడు.

"శంకరం,

నీ ఉత్తరాలు అందుతున్నాయి. నేను జవాబు వ్రాయకపోవడానికి వేరే కారణం ఏది లేదు. ఈ మధ్య పనిమీద విశాఖపట్నం వచ్చేను. నిన్ను కలుసుకుందామని వచ్చాను. నువ్వా అడ్రసులో లేవని తెలిసింది. తరువాత ఉత్తరాల్లో నువ్వు యిక్కడికి మారినదీ వ్రాయలేదు. నీకు జవాబు ఎలా రాయాలో తెలీక తటపటాయిస్తూ వుండిపోయేను. భగవంతుడి దయవల్ల నీకీ ఉత్తరం అందితే అదృష్టమే

— అనంతం"

ఇలా వ్రాసి, చివర్న ఏందుకయినా మంచిదని "ఈ ఉత్తరం దయచేసి శంకరం గారికి అందజేయవలెను" అని వ్రాసాడు. ఉత్తరం పోస్టుచేసి నిట్టూర్పు విడిచాడు.

*     *     *

ఆశ్చర్యం!

వారం తిరక్కుండానే శంకరం నుంచి జవాబు వచ్చింది అనంతరావుకి. అది చూడగానే అనంతరావు మనసు ఆనందంతో ఉప్పొంగిపోయింది. ఆనందం పట్టలేక చింపి చదివాడు.

"అనంతం,

నీ ఉత్తరం అందింది. నువ్వీ మధ్య విశాఖపట్నం వచ్చికూడా నన్ను కలుసుకోలేకపోయిన విషయం తెలుసుకుని ఎంత బాధగా వుందో వివరించలేను. జరిగిన దానికి సిగ్గుతో, అవమానంతో కుంగిపోతున్నాను.

అసలు విషయం వ్రాస్తే నువ్వెంత బాధపడతావో ఊహించలేక పోతున్నాను. కాని... వ్రాయక తప్పదు. ఈ విష్యం కుంపటిని సేవింక మొయ్యలేను. రసహీనమూ, తుచ్ఛమూ అయిన ఈ నాటకాన్నిక ఆడలేను. విపులంగా నీకంతా వ్రాస్తున్నాను. అంతా చదివి నన్ను క్షమిస్తావో? నామీద ఆగ్రహిస్తావో!

అనంతం— ఈ పట్నంలో మన మధ్యతరగతి జీవితాలు ఎంత దుర్భరమో నీకిప్పుడు వేరుగా వని గట్టుకుని వివరించక్కర్లేదు.

నాకొచ్చే సంపాదనతో ఇల్లు గడవడమే దుర్భరంగ వుంటోంది. చాలీచాలని జీతంతో, మనిషిని నిలువునా క్రుంగదీసే యిళ్ళ అద్దెల భారంతో— ఆకాశాన్నంటుతున్న ధరలతో... ఇక్కడ బతుకులో ప్రశాంతత లేదు. ఏదో బెంగా బెగులూ అనుక్షణం గుండెను తొలిచేస్తూనే వుంటుంది.

ఈ భయాల మధ్య చికాకుల నడుమ, యిలా నాసిరకం బ్రతుకు గడపడం కన్నా— మన వూళ్ళో ప్రశాంతంగా వుండగలిగితే ఎంత బాగుంటుంది—అనిపిస్తూ వుంటుంది. ఒక్కో దుర్భరమయిన క్షణాలలో మనసు పిచ్చెత్తినట్టు యీ ఆలోచనల్తో ఘోషిస్తూ వుంటుంది. కాని— ఇది జీవితం. ఇందులో ఆటుపోట్లని తట్టుకుంటూ నిలబడాలి. కనీసం అందుకు ప్రయత్నించాలి. తప్పదు.

అమ్మ జబ్బుతో చాలా కాలం మంచం పట్టింది. మందులకి, ఆ వైద్యానికి చాలా ఖర్చయింది అయినా అమ్మ దక్కలేదు అప్పు మిగిలింది. పరామర్శ కోసం వచ్చే చుట్టపక్కాల వత్తిడితో భారం యింకా పెరిగిపోయింది. అన్నీ భరించాను.


చేసిన అప్పులకి వడ్డీలు కడుతూ, సగం సగం బ్రతుకుతూ ఏలాగో సంసారాన్ని ఈడుస్తున్నాను.

కానీ అనంతం! యింటి వాతావరణంలో మార్పులేదు. ఖర్చులూ బంధువుల రాకపోకలూ తగ్గలేదు. పైపెచ్చు పెరిగాయి.

ఇది పట్నం—ఖరీదయిన, అందమయిన్ను ఆకర్షణ ఉన్న పట్టణం. కోర్టుల పనిమీదా, ఎంప్లాయ్‌మెంటులో పేర్లు నమోదు చేసుకునే పనిమీదా, ఆస్పత్రిలో వైద్యం నిమిత్తం వచ్చేవాళ్ళూ... ఈ బంధువుల తాకిడికి ఎలా తట్టుకోవాలో తెలీదు. ఒక పూట వుండి ఒకపూట లేనట్టు తినే నా దైన్యం బంధువులకి తెలీడం యిష్టంలేని 'ఫాల్స్ ప్రెస్టీజ్' నరనరమూ కోతపెడుతూ బాధిస్తూ వుంటుంది. ఒక మామూలు మధ్యతరగతి మనిషిగా ఈ బంధుత్వాలతో క్రుంగిపోతూ అప్పుల భారంతో మునిగిపోయాను.


ఇక్కడే అసలు విషయం చెప్పాల్సివుంది. దాదాపు ఇలాంటి స్థితిలోనే వున్న నామితుడొకాయన ఉన్నాడు. ఆయనపేరు— పద్మనాభరావు! ఇద్దరం కలిసి ఒకరి బాధలు ఒకరి ముందు వెళ్ళబోసుకునే వాళ్ళం చివరికి... చివరకి యిద్దరం కలిసి ఒక నిర్ణయాని కొచ్చేం... ఆ నిర్ణయం నీచమైనదే కావచ్చు; కాని అలాంటి నిర్ణయం తీసుకోవడం వెనుక ఎంత విషాద మనోభావించి వుందో నువ్వు ఊహించగలవా అనంతం?

బంధువుల తాకిడిని— కనీసం పాత అప్పులన్నీ చెల్లుబెట్టే వరకయినా— తట్టుకోవడం కోసం— ఒకరి అడ్రస్ మరొకరి కేరాఫ్ అడ్రసుకి యిచ్చుకునే యేర్పాటు చేసుకున్నాం. అంటే వివరంగా చెప్పక్కర









స్థాపితం: 1957 ఫోన్ నెం. 846188

మీరు మీ ఇంటియందుండే తపాల పాఠముల ద్వారా చిత్రకళ నేర్చుకొని రెండు సంవత్సరములలో ఉత్తమ చిత్రకారులు కావచ్చును.

యావద్భారత దేశము నుండియు, విదేశముల నుండియు అనేక మంది మన విద్యాలయములో విద్యార్థులుగా చేరి ఉత్సాహముతో శిక్షణ పొందుచున్నారు.

మీరు కూడా ఈ సులభ పద్ధతులతో చిత్రకళ నభ్యసించుటకు సమ్మతించుచున్నారా ? వివరముల కొరకు తొమ్మిది పదిపైసల స్టాంపులను పంపండి.

SANTHANU's CHITIRA VIDYALAYAM,
C/o CHITIBAKULLAN (P), 179, Singanna Chetty Street,
Chintadripet, Madras - 600 002.

Arjee

# అడ్రసులేని మనుషులు

లేదనుకుంటాను ? నాకొచ్చే ఉత్తరాలన్నీ కేరాఫ్ పద్మనాభరావు అడ్రసుతో వుండడం వలన—ఆయనకీ, ఆయన ఉత్తరాలు కూడా అలాగే నాకూ అందుతాయి. తరువాత ఎవరి ఉత్తరాలు వాళ్ళకి అందజేసుకుంటూ వుంటాం. ఆ అడ్రసుకి బంధువులెవరన్నా వస్తే మాత్రం... అనంతం, అసహ్యించుకుంటున్నావు కదూ !... వారికి ... వారికి నీకు దొరికిన జవాబే దొరుకుతుంది...

క్షమించగలవా అనంతం ? నువ్వీసారి వచ్చి కూడా నన్ను కలుసుకోలేకపోయిన పరిస్థితి సృష్టించినందుకు సిగ్గుతో కుమిలి పోతున్నాను. అవమాన భారంతో నా మనసు దహించుకు పోతోంది ... నువ్వు వచ్చేటప్పుడు ముందుగా ఓ ఉత్తరం వ్రాస్తే ఎంత బాగుండేది !

అనంతం ! ఇక్కడ అందమయిన బజార్లూ, పార్కులూ, మిరిమిట్లు గొలిపే దుకాణాలూ, షోకేసుల్లో అందాల హరివిల్లుల్లా నవ్వులు చిందిస్తూ నిల్చునే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ సుందరాంగుల సోయగాలూ, మనుష్యులకన్నా నిబ్బరంగా, ముద్దుగా పెంచబడే కుక్కలూ, అనంతమైన మనుష్యులున్నా, లేనట్లు మరిపింపజేసే అనంత సముద్రమూ, ఇరుకు మనుషుల సంకుచితపు ఆలోచనల్లాకాక— అత్యంత విశాలమయిన రోడ్లూ — మీ పాపాలన్నీ ఓ కంట చూస్తున్నాను సుమా అని బెదిరిస్తూ దిక్కులు పరికించే లైట్‌హౌస్ కాంతీ—కార్లూ, బస్సులూ, ఆటోలూ — అన్నీ ఉన్నాయి. ప్రశాంతత తప్ప—ఇక్కడ నిర్భీతిగా, ధైర్యంగా ఊపిరి పీల్చుకోగలిగే అదృష్టవంతులు ఏ కొద్దిమందో !

మరి, నాలాంటి వాళ్ళు—

తిలక్ చెప్పినట్లు, మావి బల్లపరుపు జీవితాలు— గొంగళీ పురుగు బ్రతుకులూ నిజానికి మేం అడ్రసులేని మనుషులం. అంతే !—

క్షమిస్తావు కదూ !

—నీ శంకరం."

ఉత్తరం నా గోరువెచ్చని కన్నీళ్ళతో ఎప్పుడు ముద్దగా తడిసిపోయిందో ? అక్షరాలన్నీ మసక మసగ్గా అలుక్కుపోయి నట్లు కనిపిస్తున్నాయి...